క్లుప్తంగా

శ్రీవారిని దర్శించుకున్న బాలల హక్కుల కమిషన్ చైర్మన్



శ్రీవారి ఆలయం ఎదుట బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు

తిరుమల: తిరుమల శ్రీవారిని శుక్రవారం బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచలు అందించగా అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

మోక్షగుండం సేవలు ఆదర్శనీయం



నివాళి అర్పిస్తున్న సీఎండీ సంతోషరావు

తిరుపతి రూరల్: ఇంజినీరింగ్ వ్యవస్థకే వన్నె తెచ్చిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు ఆదర్శనీయమని ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు కొనియాడారు. మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి సందర్భంగా తిరుపతిలోని ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీడీసీఎల్ సీఎండీ పద్మాజనార్దన్ రెడ్డి, డైరెక్టర్లు సుబ్బరాజు, శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచేలా సుపరిపాలన



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందిస్తున్న ఎంపీ గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి) : రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నట్లు ఎంపీ గురుమూర్తి తెలిపారు. శుక్రవారం బాలాయపల్లె మండలం మన్నూరు పంచాయతీలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఇరువురు నేతలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్‌ను పంపిణీ చేశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఎంపీ మాట్లాడుతూ కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా జగనన్న ముందుకు సాగుతున్నారని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని జగనన్నకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నట్లు కొనియాడారు. మన్నూరుమిట్ట వాసుల దాహార్తిని తీర్చేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాకపోకలకు వీలుగా వంతెన నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వెంకటగిరి ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్‌రావు, జయంపు పీఏసీఎస్ అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మురళీరెడ్డి పాల్గొన్నారు.

వాస్తవాలను వక్రీకరిస్తే సహించం

వెంకటగిరిరూరల్ : ఎల్లో మీడియా వాస్తవాలను వక్రీకరించి విష ప్రచారం చేస్తే సహించే ప్రసక్తే లేదని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని బంగారుపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు వస్తే, ఎల్లోమీడియా ఆధ్వర్యంలో కొందరు సామాజిక మాధ్యమాల్లో ఎడిట్ వీడియోలను పోస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల మనసులను కలుషితం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటగిరివాసుల కలను సాకారం చేస్తూ పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారన్నారు. జాతరను వైభవోపేతంగా నిర్వహించేందుకు బుధవారం ఎన్‌జేఆర్ భవన్‌లో అధికారులతో సమావేశం నిర్వహిస్తే, తలుపులు వేసుకుని మీటింగ్ పెట్టుకున్నామని దుష్ప్రచారం చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకే దిగజారుడు పనులు చేస్తున్నారని ఆరోపించారు. మంచిని మంచిగా చూపాలని, అసత్య కథనాలు వండి వార్చడం మానుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, విప్ పూజారి లక్ష్మి, వైస్ చైర్మన్ ఎస్.బాలయ్య, కౌన్సిలర్లు సుబ్బారావు, శ్రీనివాసులు, వహీదా, కల్యాణి పాల్గొన్నారు.

టీటీడీ విశ్రాంత ఉద్యోగులకూ ఇంటి స్థలం



శ్రీనివాస సేతును పరిశీలిస్తున్న టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి తుడా: టీటీడీ ఉద్యోగులతో పాటు విశ్రాంత సిబ్బందికి కూడా ఇంటి స్థలాలు పంపిణీ చేయనున్నట్లు టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన శ్రీనివాససేతు వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఇళ్ల స్థలాల మంజూరులో ఎవరినీ అసంతృప్తికి గురి చేయమన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 18వ తేదీన పట్టు వస్త్రాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా టీటీడీ భాగస్వామ్యంతో రూ. 650 కోట్లు వెచ్చించి నిర్మించిన శ్రీనివాస సేతు ఫ్లైఓవర్‌ను ప్రారంభించనున్నట్లు చెప్పారు. వంతెనపై 19వ తేదీ నుంచి వాహనాల రాకపోకలను అనుమతించనున్నట్లు వివరించారు. అలాగే టీటీడీ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇంటి స్థలాలు పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకోసం అదనంగా మరో 200 ఎకరాలు సేకరించనున్నట్లు వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు.

ఈ ఏడాది కూడా సంప్రదాయబద్ధంగా తొలుత తాతయ్య గుంట గంగమ్మ తల్లిని ముఖ్యమంత్రి దర్శించుకుని తిరుమలకు బయలుదేరి వెళతారని వివరించారు. కార్యక్రమంలో నగర మేయర్ శిరీష, టీటీడీ జేఈఓ సదా భార్గవి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత, టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, కార్పొరేషన్ ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, ఆఫ్కాన్ సంస్థ మేనేజర్ రంగ స్వామి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయికి పరిశోధనల ఫలితాలు



మాట్లాడుతున్న వెస్ట్‌బెంగాల్ వెటర్నరీ వర్సిటీ వీసీ దాణా

తిరుపతి సిటీ: ఎస్వీయూలో చేపట్టిన పరిశోధనల ఫలితాలు క్షేత్రస్థాయిలో రైతులకు చేరాలని వెస్ట్‌బెంగాల్ వెటర్నరీ వర్సిటీ వీసీ ఎస్ఎస్ దాణా పిలుపునిచ్చారు. ఎస్వీ వెటర్నరీ కళాశాల ఆడిటోరియంలో సుస్థిర గ్రామీణ జీవనోపాధి సాధనపై రెండు రోజులుగా సాగుతున్న జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకు పరిశోధనలు ఉపయోగపడాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలపై రైతులను చైతన్యవంతం చేయాలని కోరారు. జాతీయ సదస్సులతో గ్రామీణ ప్రజల సమస్యలను, అవసరాలనుతెలుసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించవచ్చని వెల్లడించారు. ప్రధానంగా పశువైద్య శాస్త్రవేత్తలు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను అధ్యయనం చేయాలన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం, సూచనలు అందించినప్పుడే సుస్థిర జీవనోపాధిని అందించగలమని స్పష్టం చేశారు. అనంతరం రైతులు, యువ పారిశ్రామిక వేత్తలు తమ ఆవిష్కరణలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు, ధ్రువీకరణ పత్రాలను అతిథుల చేతులమీదుగా పంపిణీ చేశారు. అసోసియేట్ డీన్ జగపతి రామయ్య, వెటర్నరీ సైన్స్ ఫ్యాకల్టీ డీన్ కె.వీరబ్రహ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ జీఆర్‌కే శర్మ పాల్గొన్నారు.

పట్టుగూళ్ల ఒడుపులో కొత్త టెక్నాలజీ



జాతీయ సదస్సులో పాల్గొనడం సంతోషంగా ఉంది. సామాన్య రైతుగా పట్టుగూళ్ల ఒడుపులో చాలా ఇబ్బందులు పడేవాళ్లం. నాణ్యతలేని పత్తి గూళ్లను మార్కెట్‌లో ఆశించినంత ధరకు విక్రయించలేక సతమతమయ్యాం. దీనిపై ఆలోచించి హారిజాంటల్ కుకున్ హార్వెస్టర్ అనే పరికరం కనిపెట్టా. దీంతో ఆకు గూళ్లను సులభతరంగా శుభ్రం చేసి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లలో మంచి ధరలకు విక్రయించవచ్చు. యంత్రం విలువ రూ.40వేలు, రిపేర్లు ఉండవు. మోటార్ బైక్, విద్యుత్, చేతితో యంత్రాన్ని ఆపరేట్ చేయవచ్చు. రోజుకు సుమారు 600కేజీల వరకు పట్టుగూళ్లు శుభ్రపరచవచ్చు.

– గాండ్ల గురుమూర్తి, రైతు, పలమనేరు

చెరువుల ప్రక్షాళనకు చైన్ డ్రాగింగ్



రొయ్యలచెరువుల ప్రక్షాళనకు చైన్ డ్రాగింగ్ యంత్రం ఎంతో ఉపయోగకరం. రొయ్య పిల్లలను చెరువులో వదిలే 2 నెలల ముందు ఈ యంత్రంతో రెండు మార్లు డ్రాగింగ్ చేయడంతో బ్యాక్టీరియా, ఫంగస్ నశించిపోతాయి. దీంతో పాటు ఆక్సిజన్ పూర్తి స్థాయిలో రొయ్యలకు అందుతుంది. ఆరోగ్యకరమైన పంట రైతులకు దక్కుతుంది. ఈ యంత్రానికిగాను మాకు పేటెంట్ హక్కు కూడా లభించింది.

– తౌషిక్ అహ్మద్, ఫ్యాకల్టీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు

చోరీ కేసులో ఇద్దరి అరెస్ట్

నాయుడుపేటటౌన్ : మండలంలోని గొట్టిప్రోలు పాతకాలలో నాలుగు గ్యాస్ సిలిండర్లు, వంట పాత్రలను చోరీ చేసిన కేసులో ఇద్దరు నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మే 21 తేదీన జరిగిన ఈ చోరీపై ప్రధానోపాధ్యాయుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ క్రమంలో పండ్లూరు గ్రామానికి చెందిన బి.సంజు, నాయుడుపేటకు చెందిన వి.ప్రసాద్ చోరీ చేసిన వస్తువులను విక్రయించేందుకు తరలిస్తుండగా సీఐ నరసింహారావు అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

లైంగిక దాడి కేసులో జీవిత ఖైదు

సూళ్లూరుపేట రూరల్: ఏడేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన తంజాగిరి రవి అనే వ్యక్తికి పోక్సో కోర్టు జీవిత ఖైదు విధించింది. ఈ మేరకు శుక్రవారం తీర్పునిచ్చింది. పోలీసుల సమాచారం మేరకు.. 2019లో సూళ్లూరుపేట మండలం, మన్నారుపోలూరు పెద్ద గిరిజన కాలనీకి చెందిన తంజాగిరి రవి అదే ప్రాతానికి చెందిన ఏడేళ్ల బాలిక లైంగికదాడికి పాల్పడ్డాడు. అప్పటి పోలీసులు రవిపై పోక్సో యాక్ట్ కేసు నమోదు చేశారు. కోర్టులో నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్



నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

సూళ్లూరుపేట : పట్టణంలోని పోస్టాఫీసు వద్ద శుక్రవారం చేపట్టిన తనిఖీల్లో గంజాయి తరలిస్తున్న ఇద్దరు పట్టుబడినట్లు డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. చెన్నైకి చెందిన నటరాజన్, భీమవరం ప్రాంతానికి చెందిన సింథేరీ చెల్లారావును నిందితులుగా గుర్తించామన్నారు. వారి నుంచి రూ.1.20లక్షల విలువైన 8 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. తనిఖీల్లో సీఐ వెంకటేశ్వర్లురెడ్డి, ఎస్ఐ పూరి రవిబాబు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కోట : మండలంలోని ఊనుగుంటపాళెంలో శుక్రవారం విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలు.. గ్రామానికి చెందిన కయ్యాల శ్రీనివాసులు(54) ఇంట్లో మోటర్‌కు మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. అయితే దీనిపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

తిరుమలలో రెండు పార్కులు ప్రారంభం

తిరుమల: సుందరీకరణలో భాగంగా దాత వీవీ.రవికుమార్ సహాయంతో ఫిల్టర్ హౌస్ వద్ద, జీఎన్సీ వద్ద అభివృద్ధి చేసిన రెండు పార్కులను శుక్రవారం రాత్రి టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, ఈఓ ఏవీ.ధర్మారెడ్డి ప్రారంభించారు. ఇక్కడి ఫౌంటెన్‌లో అన్నమయ్య సంకీర్తనలు వినిపించే వ్యవస్థను ఏర్పాటు చేశారు. పార్కు అభివృద్ధికి రూ. 8 లక్షలు, ఐదేళ్ల పాటు నిర్వహణకు రూ.30 లక్షలను దాత అందించారు.

మార్గనిర్దేశకుడు 'మోక్షగుండం'



విశ్వేశ్వరయ్య విగ్రహావిష్కరణలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్: భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశంలోని ఇంజినీర్లకు మార్గనిర్దేశకుడని కలెక్టర్ వెంకటరమణారెడ్డి కొనియాడారు. శుక్రవారం తిరుపతి చెన్నారెడ్డి కాలనీలోని పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద ఇంజినీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ మోక్షగుండం సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతిని ఇంజనీర్స్ డేగా జరుపుకుంటున్నట్లు వెల్లడించారు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, క్వాలిటీ కంట్రోల్ జిల్లా అధికారులు శంకర్ నారాయణ, విజయకుమార్, శంకరయ్య నేతృత్వంలో ఇంజినీర్లు కమిటీగా ఏర్పడి మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ప్రతిష్టించడం అభినందనీయమన్నారు.ఇంజినీర్లు సత్యనారాయణరెడ్డి, గిరిధర్, రఘురామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మాధవరావు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం

తిరుపతి కల్చరల్ : పర్యావరణానికి మేలు చేసేలా మట్టి గణపతి ప్రతిమలను ఏర్పాటు చేసుకుని పూజలు నిర్వహించాలని కలెక్టర్ వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తుడా మైదానం ఇండోర్ స్టేడియంలోని శ్రీవరసిద్ధి వినయక మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆదేశించినట్లు వెల్లడించారు. వినాయక సాగర్‌లో నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు వివరించారు. వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పసికందు మృతదేహం లభ్యం

పెళ్లకూరు : మండలంలోని దిగువచావలి సమీపంలో శుక్రవారం ఓ పసికందు మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. శిశువు మృతదేహాన్ని కుక్కలు సగభాగం తినేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. తుడికి భార్య, పిల్లలు ఉన్నారు. అయితే దీనిపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

దారికాచిన మృత్యువు

మొదలే అనారోగ్య సమస్యలు. పెనిమిటి ప్రాణం నిలుపుకోవాలని ఆ ఇల్లాలు బంధువులను వెంటబెట్టుకుని రాష్ట్రంగాని రాష్ట్రం వచ్చింది. అక్కడా సమస్యలు వెంటాడడంతో తిరిగి సొంత రాష్ట్రానికి వెళ్లాలని నిశ్చయించుకుంది. కన్నీళ్లు దిగమింగుకుని .. కడుపునిండా బాధలు నింపుకుని అంబులెన్స్ ఎక్కింది. కొంత దూరం వెళ్లగానే దారికాచిన మృత్యువు ట్యాంకర్ రూపంలో వెంటాడింది. అనారోగ్యంతో బాధపడుతున్న భర్తతో సహా ఐదుగురి ప్రాణాలను బలితీసుకుంది. పొద్దుపొడవక ముందే జరిగిన ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

- ఆగి ఉన్న ట్యాంకర్‌ను ఢీకొన్న అంబులెన్స్
- ఒడిశాకు చెందిన ఐదుగురు దుర్మరణం
- తవణంపల్లె మండలంలో వేకువజామున ఘటన
- డ్రైవర్ కునుకుతోనే ప్రమాదం?



సంఘటనలో మృతి చెందిన ఒడిశా మృతుల వివరాల కోసం ఫోన్ చేస్తున్న చిత్తూరు సీఐ రవిశంకర్ రెడ్డి

తవణంపల్లె: మండలంలోని తెల్లగుండ్లపల్లె సమీపంలో ఆగి ఉన్న ఆయిల్ ట్యాంకర్‌ను అంబులెన్స్ వేగంగా ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. పోలీసుల కథనం.. ఒడిశా రాష్ట్రం కేంద్రపారకు చెందిన ఉమేష్‌చంద్రసాహు(46) యూరిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం భార్య రష్మితసాహు(45), మామ త్రిలోచాన్‌నాయక్(63), సమీప బంధువు బిజయ్‌నాయక్(56)తో కలిసి గురువారం ఒడిశా నుంచి ప్రైవేటు అంబులెన్స్‌లో బెంగళూరులోని ఒక హాస్పిటల్‌కు చేరుకున్నారు. అక్కడ సరైన వసతులు లేక పోవడంతో తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. శుక్రవారం వేకువ జామున సుమారు 4.15 గంటల సమయంలో మండలంలోని తెల్లగుండ్లపల్లె సమీపంలో ఆగి ఉన్న ఆయిల్ ట్యాంకర్‌ను అంబులెన్స్ వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఉమేష్ చంద్రసాహు, భార్య రష్మితసాహు, త్రిలోచాన్‌నాయక్, బిజయ్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు. అంబులెన్స్ డ్రైవర్లు జాటిన్‌కుమార్ సాహూల్(30) చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందారు. సంజయ్‌కుమార్ జేనా(30), సహాయకుడు దేబబ్రతదాస్(24) స్వల్పంగా గాయపడ్డారు. అంబులెన్స్ డ్రైవర్ కునుకుపాటే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు.

ఆధార్ కార్డుల ఆధారంగా గుర్తింపు

సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి స్థలానికి చేరుకున్నారు. అంబులెన్స్‌లో ఇరుక్కుపోయిన మృతదేహాలను జేసీబీ సహాయంతో బయటకు తీశారు. లభించిన ఆధార్ కార్డుల ఆధారంగా వారు ఒడిశాకు చెందిన వారుగా గుర్తించారు. వారి బంధువుల ఫోన్ నంబర్లకు సమాచారం అందించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం, మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆయిల్ ట్యాంకర్‌ను స్టేషన్‌కు తరలించి, డ్రైవర్ శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ, సీఐ

రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని చిత్తూరు డీఎస్పీ శ్రీనివాస మూర్తి, చిత్తూరు వెస్ట్ సీఐ రవిశంకర్‌రెడ్డి, యాదమరి ఎస్ఐ సుమన్ పరిశీలించారు. ప్రమాద జరిగిన తీరుపై ఆరా తీశారు. హైవేలో రాత్రి సమయంలో లారీలను పార్కింగ్ చేయకుండా చూడాలని పోలీసులకు సూచనలు ఇచ్చారు.

ఆగి ఉన్న వాహనాతోనే ప్రమాదం

తవణంపల్లె మండలంలోని తిరుపతి బెంగళూరు జాతీయ రహదారి పట్నం వద్ద ఆరు నెలల కిందట బెంగుళూరు నుంచి స్వగ్రామం గుంటూరుకు వెళ్తున్న కుటుంబం కారు వేకువజామున ఆగిఉన్న పాల ట్యాంకరును ఢీకొంది. ఈ ఘటనలోభార్య, భర్త, కుమారుడు ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. తల్లి ఒడిలో మూడు సంవత్సరాల కుమారుడు చనిపోవడం పలువురిని కలిచి వేసింది. శుక్రవారం జరిగిన ప్రమాదంకు, గతంలో పట్నం వద్ద జరిగిన ప్రమాదానికి మూడు కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంది. జాతీయ రహదారిలో లారీలు, ట్యాంకర్లను రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ ఆపేయడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి ఆరులైన్లు కావడంతో కార్లు వేగంగా వెళ్తుంటాయి. కాని రోడ్డు పక్కన చీకట్లో ఆపి ఉన్న వాహనాలను వేగంగా వెళ్లే వాహనాల డ్రైవర్లు గుర్తించక పోతుండడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఎమ్మెల్యే సంతాపం

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. బయట రాష్ట్రం వారు కాబట్టి వారికి తగు సహాయక చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.



ఉమేష్‌చంద్రసాహు



రష్మితసాహు



త్రిలోఛాన్‌నాయక్



బిజయ్‌నాయక్

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
Last Chance: 10th, Inter, Direct Degree (Disc). BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629

ONE SITTING
Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

FLATS FOR SALE
2 BHK, 3 BHK Flats with N/F, E/F Near Guestline Hotel, Tirupati, Book before 20.09.2023 for Rs. 4199 /- with Wood Work. ✆ 8790195605.

HOUSE FOR SALE
రేణిగుంటరోడ్,వదలవాద కాలేజీవెనక లక్ష్మీనగర్ కాలనీ,తిరుపతి 2BHKదక్షిణ్&నార్త్‌ఫేస్,కార్ పార్కింగ్, తుడా అప్రూవల్ గల న్యూ ఇండిపెండెంట్ హౌస్. 8222811133, 9849959305, 9052674774.

LAND FOR SALE
మామిడి తోట ఫామ్ ల్యాండ్ ప్లాట్, శ్రీకాళహస్తి సమీపంలో కేవలం రూ.150/- చ.అడుగులు. హామీ ఇవ్వబడిన నెలవారీ రాబడితో రూ.10,000/- (3 సంవత్సరాలు). వివరాలకు సంప్రదించండి. 80192 77811.

PLOTS FOR SALE
తిరుపతి – పాడిపేట సాయి శ్రీనివాస నగర్ లేఅవుట్‌లో తుడా ఫైనల్ అప్రూవ్ క్లియర్ టైటిల్ కల్గిన 63 అంకణముల ప్లాట్ నెం.36 అమ్మబడును. సంప్ర: 9849595987

TOLET
3 Floors, Each Floor 1800 Sft, D.No.19-12-3, బైరాగిపట్టెడ, తిరుపతి Suitable for Office, Banks, Software Office, Hospitals, Parking & Lift Facility, Contact Cell: 9966186734.

4 Floors Building each Floor 2 BHK (30ft x 45 ft) for Home Stay (Hostel) Guest House, Mangalam RTC Depo Road, Tirupati, ✆ 9490108757.

1st Floor for Commercial purpose for Rent, 2000 Sqft, 10-13-56, K.K.Layout, Tirupati, Contact Cell: 9000949468, 7893710880.

తిరుపతి విద్యానగర్ కాలనీలో 2nd Cross westలో 2 BHK, పెద్ద హాలు, కార్ పార్కింగ్, సమృద్ధిగా సిటీ వసతి గల ఇల్లు బాడుగకు ఇవ్వబడును. 86399 26347, 93982 92072.

2BHK/ 1BHK, 24hrs, Water, Parking Good Facilities:Cont:CoconutThota, K.N. Pet XRoad,Nr.Checkpost, Satyavedu. Ph: 9502790153, 8341318144.

BUSINESS SERVICE

BUSINESS OFFER
మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 8673633520, 8068633520.

Gamgana Flutures కంపెనీలో కేవలం అతి తక్కువ పెట్టుబడితో ఆర్థిక ఆదాయం పొందే గొప్ప అవకాశం, డైలీ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్, Dont Miss సంప్ర:: 7396065388

DISTRIBUTORS
Wanted District Wise Stockists for European Sofa Fabrics, Wallpapers. Call: 9515030644.

HEALTH CARE

DIABETOLOGIST
డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, అత్యాధునిక ల్యాబొరేటరి, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటిస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.

Wanted

తిరుచానూరు విఘ్నేశ్వర్ నగర్‌లో ఉండే ఉమాదేవి హాస్పిటల్లో పనిచేసేందుకు ఆసక్తి గల ల్యాబ్ టెక్నీషియన్స్, స్టాఫ్ నర్సులు కావలెను. ✆ 7013355145.

క్రొత్తగా ప్రారంభించిన మా కంపెనీ నందు 28 మంది స్త్రీ/పు లకు ఉద్యోగాలు, జీ: 14,000+DA 6000+ఫ్రీ రూం, అ:7th to డిగ్రీ, పాస్/ఫెయిల్, సింధూ ప్రమోషన్స్,K.K.లేఔట్. 9908566508.

JOB VACANCY: TIK PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 9346416039.

సెక్యూరిటీ గార్డ్స్ పురుషులు, స్త్రీలు హౌస్ కీపింగ్&బాయ్స్&ఫీల్డ్& మార్కెటింగ్ ఆఫీసర్స్ తిరుపతిలో పనిచేయుటకు వెంటనే కావలెను. భోజనం,రూంఫ్రీ.8179196300, 9989139239.

హోటల్ శరవణ భవన్,తిరుపతి (కపిలతీర్థం దగ్గర)TMLబైపాస్ రోడ్డు& తిరుచానూరు బ్రాంచ్ నందు పనిచేయుటకు దోశ మాస్టర్స్, తందూరి మాస్టర్స్ & సప్లయర్స్ కావలెను. మంచి జీతం, భోజనం+రూం ఫ్రీ. 9440275999.

Sales Executives with Experience in Collection & Sales for Cyber Automotives TVS Parts Stockist, Tirupati, Location: Chittoor Dt. ✆ 9550304070.

శ్రీ సిటీ పరిధిలో ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ తరపున పనిచేయుటకు సెక్యూరిటీ సిబ్బంది కావలెను. సెక్యూరిటీ గార్డ్ జీతం: 12,000,ASO జీతం:14,000,8గం. డ్యూటీ, EPF, ESI, రూము, భోజన సదుపాయం కలదు. ✆ 7680848899, 8886664039.

Wanted Male Marketing Vice Principals Salary: 20,000/- to 21,000/- Marketing Executives Salary: 10,000/- to 12,000/- and Office Assistants Salary: 8000/- to 9000/- Qualification Any Degree, Age Limit: 25 to 45 years. Working Location: Master Minds College Tirupati. 9248733375, 8978180843

ప్రముఖ వ్యాపార సంస్థ గూడూరు నందు వర్క్ చేయుటకు అనుభవం గల యువకులు కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్ + అకామిడేషన్ కలదు. సెల్ : 85280 58539.

Need M/F Telecallers, Age: 30 yrs. below, Sal: 7K-12K, Tirupati, Phone : 9121126821

హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీతం.18K. హైదరాబాద్ Ph: 9640258899, విజయవాడ: 9640648899

మా ఆఫీసు న్యూ ప్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర:: 9177736926.

కస్టబిల్లి కాలు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ. 12,000-35,000/- ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7995588999

గమనిక

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/- అదనపు లైనుకు రూ.: 90/-

CONTACT : 9440166091, 9951602970

క్లుప్తంగా

సంఘాల అభివృద్ధికి సహకారం

ఓజిలి: పొదుపు సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఏపీఎం నిర్మలమ్మ అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని ఐబీ ఏపీఎం యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మమ్మ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దొరవారిసత్రం: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ తిరుమలరావు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. దొరవారిసత్రంలో జాతీయ రహదారి దాటుతున్న ఈగా రమేష్(50) లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని నెల్లూరు లోని ఓ ఆస్పత్రి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుమలరావు తెలిపారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

రాపూరు: స్థానిక ఎస్ఐగా మాల్యాద్రి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వీఆర్‌లో ఉంటూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ ఇటీవల కోవూరుకు బదిలీపై వెళ్లారు.

ఉపాధ్యాయురాలికి సత్కారం



వాకాడు: జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయరాలిగా అవార్డు అందుకున్న వాకాడు మండలం కల్లూరు ఎంపీపీఎస్ ఉపాధ్యాయరాలు ఎస్ సాయి ప్రసూనకు శుక్రవారం ముట్టెంబాక స్కూల్ కాంప్లెక్స్‌లో ఆత్మీయ సన్మానం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓలు నసీం అలీ, డీవీ కృష్ణయ్య, ఎన్ బాబు, హెచ్‌ఎం టీవీ రమణయ్య, పి ప్రవీణ్‌కుమార్, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

నేడు జెండా స్థాపన

తడ: మండలంలోని మేనాడులో ఉన్న బాబా హజరత్ షేక్ దావూద్ షావలీ అల్లాహ్(కరమతుల్లా) 28వ గంధోత్సవం ఈ నెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్నారు. గంధోత్సవ ఏర్పాట్లలో భాగంగా తొలి అంకం దర్గా వద్ద శనివారం సాయంత్రం 7 గంటలకు జెండా స్థాపన(నిషాన్)తో ప్రారంభం కానుంది. ఈ ఏడాది పెద్దగా హడావుడి లేకుండా గంధోత్సవం నిర్వహించేలా గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు.

స్నేహపూరిత వాతావరణం ఉండాలి



చిల్లకూరు: విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండాలని సేవ్ ది చిల్డ్రన్ సౌత్ ఇండియా ఎడ్యుకేషన్ మేనేజర్ నగేష్ అన్నారు. మండలంలోని చింతవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సేవ్ ది చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులతో చర్చా వేదిక ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం శివసుబ్రహ్మణ్యం, రంగనాథ్, గీతా, రమణయ్య, పాపారావు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజినీర్స్‌డే

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో శుక్రవారం ఇంజినీర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

చిల్లకూరు: మండలంలోని వల్లిపేడు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడంతో వారిని శుక్రవారం పాఠశాలలో అభినందించారు. పీడీ విజయను కూడ అభినందించారు.

భార్యా భర్తలకు గాయాలు

దొరవారిసత్రం: రోడ్డు దాటేందుకు డివైడర్‌పై ఉన్న భార్యాభర్తలను టాటా ఏస్ ఢీ కొనడంతో గాయపడిన సంఘటన తల్లంపాడులో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని అయ్యపాళేనికి చెందిన పోలయ్య, ఆయన భార్య ఆదెమ్మ సూళ్లూరుపేటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో తల్లంపాడు జెడ్పీ పాఠశాల వద్ద రోడ్డు దాటేందుకు డివైడర్‌పై నిలబడి ఉన్నారు. ఆ సమయంలో సూళ్లూరుపేట నుంచి నెల్లూరుకు వెళ్లే టాటా ఏస్ అదుపు తప్పి డివైడర్‌పై ఉన్న భార్యభర్తలను ఢీకొంది. ఈ ప్రమాదంలో పోలయ్య తీవ్రంగా గాయపడగా ఆయన భార్య ఆదెమ్మ స్వల్పగాయాలతో బయటపడింది. క్షతగాత్రులను సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలయ్య పరిస్థితి ఆందోళకరంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం నెల్లూరుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుమలరావు తెలిపారు.

పనులు వేగవంతం చేయండి

తడ: నాడు–నేడు పనులను వేగవంతం చేయాలని తిరుపతి డీఈఓ శేఖర్ అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న నాడు–నేడు పనులపై మండల పరిషత్ కార్యాలయంలో ఆయన శుక్రవారం హెచ్‌ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పనులకు సంబంధించి వివరాలను తెలుసుకున్నారు. సమావేశంలో డీవైఈఓ శివప్రకాష్‌రెడ్డి, ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి, ఎంఈఓలు సరస్వతి, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్యసురక్ష

పేదలకు మెరుగైన వైద్యసేవలే నేటి ప్రభుత్వ లక్ష్యం.. ఇందుకోసం ఇప్పటికే వైద్యరంగంలో పెనుమార్పులు శ్రీకారం.. వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌ల ఏర్పాటుతోపాటు ఫ్యామిలీ డాక్టర్ పథకం అమలు చేసింది. ప్రస్తుతం మరో అడుగు ముందుకేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమంతో నిరుపేదల ఆరోగ్యానికి రక్షణ చేకూరనుంది.

- నేటి నుంచి ఏఎన్‌ఎంలు, వలంటీర్ల సర్వే
- 30వ తేదీ నుంచి వైద్య శిబిరాలు



జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

దక్కిలి: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలు చేస్తోంది. తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష అనే మరో కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రామాలు, పట్టణాల్లోని ఇంటింటికీ వెళ్లి వ్యాధులున్న వారిని గుర్తించి, మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం దీనిని అమలు చేయనుంది.

ఇంటింటికీ సర్వే..

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామ, వార్డు వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పిస్తారు. ఆరోగ్యశ్రీ కరపత్రాన్ని పంపిణీ చేసి, సేవలను వివరిస్తారు. ఈ నెల 16వ తేదీ నుంచి నిర్వహించే ఈ సర్వేలో భాగంగా ఏఎన్‌ఎంలు, కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్లు అన్ని గృహాలను సందర్శించి, ప్రజలకు ప్రాథమిక వైద్యపరీక్షలు చేసి, ఆరోగ్య సమస్యలను గుర్తిస్తారు. ఇంటింటి సర్వే సమయంలో సాధారణ, దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణులు, బాలింతలు తగిన బరువు లేని పిల్లలు, క్షయ, కుష్టు తదితర సంక్రమించని, సంక్రమించే వ్యాధులు, గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్, మలేరియా, డెంగీ జ్వరాలతో బాధపడుతున్న వారిపై దృష్టి సారిస్తారు. సర్వే సమయంలో ఫొటో తీసి, ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. నిర్వహించిన పరీక్ష ఫలితాలను డాక్టర్లుకు అందుబాటులో ఉంచుతారు. ఆరోగ్య సమస్యలున్న వారు వైద్యశిబిరాలకు హాజరయ్యేందుకు వీలుగా ఏఎన్‌ఎంలు, కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్లు టోకెన్ ఇస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా యాప్‌ను రూపొందిస్తున్నారు. జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక అధికారులను నియమించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షించనున్నారు.

మండల కేంద్రాల్లో మెగా వైద్యశిబిరాలు

జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఈనెల 30వ తేదీ నుంచి మండలాల వారీగా మెగా వైద్యశిబిరాల నిర్వహిస్తారు. ప్రతి శిబిరంలో ఇద్దరు డాక్టర్లతోపాటు 104లో ఉండే డాక్టర్లు అందుబాటులో ఉంటారు. రోగులందరికీ ఆ రోజు వైద్యశిబిరంలో చికిత్సలు అందించేలా చర్యలు చేపట్టనున్నారు. శిబిరాల నిర్వహణలో ఎంపీడీఓ, తహసీల్దార్, అన్ని శాఖల అధికారులు పాలు పంచుకోవాల్సి ఉంటుంది

దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి

మధుమేహం, క్యాన్సర్, గుండె, కిడ్నీ తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపనున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



వ్యాధిగ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్య అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఇంటింటికీ వలంటీర్లు ,ఏఎన్‌ఎంలు వెళ్లి సర్వేని నిర్వహించి ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారు.ఈనెల30న వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో మండలస్థాయి లో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తారు.ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

– బిందు ప్రియాంక, వైద్యాధికారి, దక్కిలి

వెంకటగిరి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: నియోజకర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు, 25వ వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజల సమస్యలను వింటూ వాటి పరిష్కరించే దిశగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నేతన్ననేస్తం నిధులు విడుదలకు వెంకటగిరికి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇక్కడి స్థితిగతులను గుర్తించి, నియోజకవర్గంపై ప్రత్యేకమైన అభిమానం చూపుతున్నారన్నారు. అనంతరం కొత్త పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్ భానుప్రియ, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ పీ ప్రసాద్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎస్ బాలయ్య, వార్డు కౌన్సిలర్ పి సుబ్బారావు, సుభావలి, నేతలు వీ కృష్ణయ్య, కే మల్లికార్జున్, జీ రమణయ్య, సచివాలయ కన్వీనర్ ఎం రామలింగమ్మ, ఎం శ్రీనివాసులు, వీవర్స్ సొసైటీ అధ్యక్షులు ఆర్ శివకుమార్, నాగరాజు, ప్రసాద్, కాంతారావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న సంకల్పం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, చిత్రంలో జేసీ జీకే బాలాజీ

సూళ్లూరుపేట: పేదల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సూళ్లూరుపేటలోని సత్య సాయి కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావడంతో వారు సమస్యలకు పరిష్కారం చూపారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేరుకుపోయిన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని తీసుకొచ్చామని చెప్పారు. అధికారులందరినీ దగ్గర పెట్టుకుని బాధితులు ఇచ్చిన అర్జీకి సంబంధించిన సమస్యను పరిష్కరించగలిగామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జీకే బాలాజీ, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఆర్డీఓ చంద్రముని, డీఎస్పీ రాజగోపాల్ రెడ్డి, తహసీల్దార్ కే రవికుమార్, మున్సిపల్ చైర్మన్ శ్రీమంత్‌రెడ్డి, ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతిపరుడు చంద్రబాబు

చంద్రబాబు అవినీతి పరుడని, పవన్‌కల్యాణ్ ప్యాకేజీల వీరుడని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విమర్శించారు. శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోయిన చంద్రబాబు, లోకేష్‌బాబు, బాలయ్యబాబుతో పవన్ బాబు ప్యాకేజీ కుదుర్చుకుని జనసేన పార్టీని టీడీపీకి తాకట్టు పెట్టేశారని విమర్శించారు. పవన్ చరిత్రలో దిద్దుకోలేని తప్పు చేశారని, కమ్మవారి కాళ్ల వద్ద కాపుల ఆత్మాభిమానాన్ని పవన్ కళ్యాణ్ తాకట్టు పెట్టేశారని ఆరోపించారు. టీడీపీ, జనసేన వేర్వేరుగా 175 సీట్లకు 175 సీట్లలో పోటీచేసే దమ్ము, ధైర్యం లేక అనైతిక పొత్తు కుదుర్చుకోవడం, వీరి పిరికితనానికి నిదర్శనమన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సింహంలా సింగిల్‌గా వస్తున్నాడని, మీకు దమ్ముంటే సింగిల్‌గా పోటీ చేసి మీ నిజాయితీని నిరూపించుకోగలరా? అని నిలదీశారు.

క్రీడల్లోనూ రాణించాలి



పెళ్లకూరు: క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి



సైదాపురం: ర్యాలీ చేస్తున్న క్రీడాకారులు

పెళ్లకూరు: విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీపీ శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెళ్లకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అండర్–14 విభాగంలో మండల స్థాయి క్రీడా పోటీలను రిబ్బన్ కత్తిరించి, ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఇష్టమైన క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి, జాతీయ స్థాయిలో రాణిస్తే ప్రపంచ స్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. తద్వారా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ టీ వాణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎన్ ప్రిస్కిల్లా, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఎంఈఓలు సుబ్రమణ్యం, శంకరయ్య, మునిశేఖర్, పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

సైదాపురం: విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎంఈఓ దయాకర్ కోరారు. సైదాపురం ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు అండర్–14, అండర్–17 విభాగంలో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నరసింహప్రసాద్, పీడీలు కోటేశ్వరరావు, రమేష్, షబ్బీర్, పెంచలప్రసాద్, శివకుమార్ పాల్గొన్నారు.

చట్టబద్ధత కల్పించాలి

గూడూరురూరల్ : ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పీ శ్రీనివాసరావు మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన గూడూరులో ఎమ్మార్పీఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఏ రత్నం ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో సమావేశం నిర్వహించారు. నేతలు శంకరయ్య మాదిగ, రమణారావు మాదిగ, కోటి మాదిగ, దామోదర్ మాదిగ, పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

చిల్లకూరు(చిట్టమూరు): మండలంలోని వేముగుంటపాళెంలో శుక్రవారం షార్టు సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది. స్థానికుల కథనం మేరకు.. కోగిలిలోని ఆళ్ల భూపయ్యకు చెందిన పూరింట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో మీటర్ వద్ద షార్టు సర్క్యూట్ ఏర్పడి, మంటలు అంటుకున్నాయి. చుట్టుపక్కల వారు గమనించి, మంటలు ఆర్పే లోపు పూరిల్లు కాలిపోయింది. ఇంట్లో ఉన్న రూ.1.50 లక్షల నగదు, 4 సవర్ల బంగారం, పత్రాలు కాలిపోయాయని బాధితుడు తెలిపారు.

ప్రశాంతంగా చవితి

నాయుడుపేటటౌన్: ప్రశాంత వాతావణంలో వినాయకచవితి ఉత్సవాలను చేసుకోవాలని సీఐలు నరసింహరావు, సోమయ్య అన్నారు. డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం చవితి ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.

సైదాపురం: వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని ఎస్ఐ వాసు తెలిపారు.

విజయవంతంగా చేద్దాం

నాయుడుపేటటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక, వైస్ చైర్మన్ షేక్ రఫీ, జేసీఎస్ అర్బన్ కన్వీనర్ కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ఏఎన్‌ఎంలు, వలంటీర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గోపాల్, ఉత్పల, ఎంఎల్‌ఓ షరీఫ్, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు సీహెచ్ చెంగయ్య, నాయకులు డీ రవి, పీ చంద్రారెడ్డి, ఏ బాబు, కళాచంద్ పాల్గొన్నారు.

కేజీబీవీ ఆకస్మిక తనిఖీ

దొరవారిసత్రం: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం సీఎంఓ సురేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బైజూస్ వాడకం, మధ్యాహ్న భోజనం మోనుపై ఆరా తీశారు. భోజనం రుచి చూశారు. ఆయన వెంట ఎంఈఓ కృష్ణయ్య, ఎస్ఏ పార్వతి ఉన్నారు.



భోజనం రుచి చూస్తున్న సీఎంఓ సురేష్

అభివృద్ధికి బాటలు వేస్తున్నాం



చిల్లకూరు: సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. మండల కేంద్రమైన చిల్లకూరులో శుక్రవారం రెండు సచివాలయాల పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి సచివాలయం పరిధిలో రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలు మండలాల్లో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. అనంతరం సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ నిర్మలాదేవి మున్సిపల్ డీఈ శ్రీరామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు ఎం శీనయ్య, నాయకులు కే అశోక్, అనురాధ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

గూడూరురూరల్: మండలంలోని మాళవ్యానగర్ సచివాలయం పరిధిలో రూ.40లక్షల జీజీఎంపీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శుక్రవారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ వినీష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రాపూరు: ప్రజలు అందించిన అర్జీలకు సంబంధించిన సమస్యలను నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. రాపూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో పరిష్కారం కాని సమస్యలను జగనన్నకు చెబుదాంలో పరిష్కరించేందుకు ప్రతి బుధ, శుక్రవారాల్లో మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆర్డీఓ మలోల, జెడ్పీ సీఈఓ చిరంజీవి, డ్వామా పీడీ వెంకట్రావు, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, డీపీఓ సుష్మిత, డీఈఓ గంగాభవానీ, డీఎఫ్ఓ చంద్రశేఖర్, నుడా వీసీ బాపిరెడ్డి, ఆర్టీసీ ఆర్‌ఎం శేషయ్య, డీఎస్పీ శివాజీరాజ, హౌసింగ్ పీడీ నాగరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ ప్రసన్న, ఎంపీపీ ప్రసన్న పాల్గొన్నారు.



అర్జీలను ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బంది

నేడు విద్యుత్ అంతరాయం

చిల్లకూరు: మండలంలోని వరగలి, చింతవరం, అంకులపాటూరులో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో డీఈ ప్రసాద్ తెలిపారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: మున్సిపాలిటీ, రూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని డీఈఈ మునిరవి చంద్ర తెలిపారు.

చర్యలు తీసుకోవాలి

గూడూరురూరల్: దౌర్జన్యకారులపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షుడు డేగ రవిరాఘవేంద్ర కోరారు. గూడూరులోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం ఫోరం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా డేగ రవిరాఘవేంద్ర మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కొత్తమంది పెత్తందారులు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని, తమకు న్యాయం చేయమని పేదలు, అధికారులను ఆశ్రయించినా స్పందించడం లేదన్నారు. బూదనం గ్రామంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను ఆక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్న అగ్రవర్ణ పెత్తందారు రవివర్మపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ సీమాంధ్ర నేత పీ.సుబ్బయ్య, ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర్లు, ఫోరం జాతీయ ఉపాధ్యక్షుడు వీ విజయ్‌కుమార్, కే సుబ్బారావు, వెంకట్రావు, చెంచయ్య, మణికుమార్, గోపాల్, ప్రసాద్, మోహన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని విలేకరి మృతి



సంఘటనా స్థలంలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ గోపాల్

చిల్లకూరు: గుర్తు తెలియని వాహనం ఢీ కొని విలేకరి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. చిల్లకూరు కోకోలు గార్డెన్ లో నివసించే వంకా నరేష్ (42) గూడూరు డివిజన్‌లో రిపోర్టర్‌గా ఓ చానల్‌లో పనిచేస్తున్నాడు. అతను శుక్రవారం తన కుమార్తెలు చదువుతున్న పాఠశాలకు వెళ్లి భోజనం ఇచ్చి, తిరిగి నెలబల్లిరెట్టపల్లెకు స్కూటీపై వెళుతుండగా నెల్లూరు వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం అతనిని ఢీ కొంది. అతను తీవ్రంగా గాయపడి, మృతి చెందాడు. ఎస్ఐ గోపాల్ సంఘటనా స్థలానికి చేరుకుని, వివరాలను సేకరించారు. మృతదేహానికి పోస్టుమార్టమ్ కోసం గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మల్లాంలో ఆక్రమణల తొలగింపు

చిల్లకూరు(చిట్టమూరు): మల్లాం గ్రామంలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ఆవరణలో రోడ్డుకిరువైపులా ఉన్న ఆక్రమణలను ఆర్డీఓ కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో రెవెన్యూ అధికారులు, పోలీసులు శుక్రవారం తొలగించారు. అక్కడ దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారు తమకు బతుకుదెరువు పోతుందని అధికారుల ఎదుట తమ గోడు వెళ్ల బోసుకున్నారు.

శ్రీ ధర్మరాజ స్వామి వారి దేవస్థానము
గూడూరు టౌన్ & మండలం, తిరుపతి జిల్లా

సీల్డ్ టెండర్ ప్రకటన

ప్రకటన నెం.2/2023 — తేది.11-9-2023

తిరుపతి జిల్లా, గూడూరు టౌన్‌లో వెలసియున్న శ్రీ ధర్మరాజస్వామి వారి దేవస్థానము నందు తేది.14-10-2023 నుండి 23-10-2023 వరకు జరుగు నవరాత్రి బ్రహ్మోత్సవముల సందర్భముగా దేవస్థానము వద్ద ఈ క్రింది చూపబడిన ఎనిమిది పనులు ఏర్పాటు చేయుటకు సీల్డు టెండరు కోరడమైనది. టెండరు షెడ్యూలు కొరకు రూ.200/- చెల్లించి ప్రకటన తేది నుండి తేది. 20-09-2023 సాయంత్రం 4-00 గంటల వరకు దేవస్థాన కార్యాలయము నందు పొందవచ్చును. పూర్తి చేసిన షెడ్యూలును సీల్డు కవరులో ఉంచి తేది 21-09-2023 ఉదయం 9-30 ని॥ ల లోపు దేవస్థానము నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదే రోజు ఉదయం 10-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో సీల్డు టెండర్లు ఓపెన్ చేయబడి దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఆమోదనమునకు లోబడి తక్కువ టెండరుదారుని పేర్లు ప్రకటించబడును. పూర్తి వివరములకు పై కార్యాలయము నందు సంప్రదించవలెను.

క్ర.సం.	ఏర్పాటు చేయవలసిన పని	ధరావత్తు	కాల పరిమితి
1	పుష్పము మరియు పూజమాలలు	5,000/-	14.10.2023 నుండి 23.10.2023 (10 రోజులు)
2	విద్యుత్ దీపాలంకరణ	5,000/-	14.10.2023 నుండి 23.10.2023 (10 రోజులు)
3	క్లాత్ పందిళ్ళు & హైరర్స్	5,000/-	14.10.2023 నుండి 23.10.2023 (10 రోజులు)
4	వైట్ వాషింగ్ మరియు రంగులు (విమాన గోపురం, కాంపౌండ్‌వాల్)	5,000/-	దసరా సందర్భముగా
5	ప్రింటింగ్ (వాల్‌పోస్టర్, ఆహ్వానపత్రికలు)	5,000/-	దసరా సందర్భముగా
6	వైట్ వాషింగ్ మరియు రంగులు (ముఖమండపం, ఉపాలయాలు)	5,000/-	దసరా సందర్భముగా
7	ఫ్లెక్స్ ప్రింటింగ్	5,000/-	దసరా సందర్భముగా
8	యాగ్నిక స్వాములు	5,000/-	14.10.2023 నుండి 23.10.2023 (10 రోజులు)

ఇట్లు కార్యనిర్వహణాధికారి
వివరముల కొరకు సెల్ : 96033 05591





